అభివృద్ధి బాటన రాంనగర్‌కాలనీ

రూ.కోటితో గ్రామ అభివృద్ధి
రూ.70లక్షలతో సీసీ రోడ్లు
రూ.30లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
పచ్చదనంతో ఆహ్లాదకరంగా కాలనీ

రాంనగర్ కాలనీలో వేసిన సీసీ రోడ్డు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 12 : పల్లెల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మండల కేంద్రంలోని రాంనగర్‌కాలనీలో రూ.కోటితో అభివృద్ధి పనులు చేపట్టింది. నాలుగేండ్ల ఎనిమిది నెలల కాలంలో కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు చేసిన రూ.20 లక్షలతో కాలనీలో అవసరమైన ప్రధాన వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. రూ.80 లక్షల గ్రామపంచాయతీ నిధుల్లో రూ.50 లక్షలతో సీసీరోడ్లు, రూ.30 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించారు.

పచ్చదనంతో ఆహ్లాదకరంగా కాలనీ..

400 ఇండ్లతోపాటు 1500 జనాభా ఉన్న కాలనీలో అభివృద్ధి పనులతోపాటు హరితహారంలో భాగంగా ప్రధాన వీధుల వెంట మొక్కలు నాటి సంరక్షించారు. దాంతో నేడు కాలనీ మొత్తం పచ్చదనంతో ఆహ్లాదకరంగా దర్శనమిస్తున్నది.

ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి

గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అందించిన సహకారంతో పాటు గ్రామపంచాయతీ నిధుల ద్వారా రూ.కోటితో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాం. పనులు పూర్తవడంతో నేడు కాలనీ మొత్తం పరిశుభ్రంగా మారింది.

– జన్నాయికోడె నగేశ్, సర్పంచ్, ఆత్మకూరు(ఎం)

కాలనీ అంతటా సీసీ రోడ్లే

ఎక్కడ చూసినా సీసీ రోడ్లే దర్శనమిస్తుండడంతో కాలనీ అంతా అందంగా కనిపిస్తుంది. ప్రధాన వీధుల వెంట నాటిన మొక్కలు ఏపుగా పెరుగడంతో పచ్చదనం సంతరించుకొని ఆహ్లాదకరంగా మారింది. దాంతో కాలనీవాసులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–డి.నర్సింహాచారి, ఆత్మకూరు(ఎం)

మా వీధి పరిశుభ్రంగా మారింది

కాలనీలోని మా విధిలో సీసీ రోడ్డు వేయడంతో పరిశుభ్రంగా మారింది. గతంలో వర్షం వస్తే బురదమయమై ఇబ్బంది పడేవాళ్లం. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయడంతోపాటు గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం హర్షణీయం.

– సోలిపురం అరుణ, ఆత్మకూరు(ఎం)

బీఆర్ఎస్‌వై కార్యదర్శిగా రాజ్‌కుమార్ నాయక్

రాజ్‌కుమార్‌నాయక్‌కు నియామక పత్రం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బొమ్మలరామారం, అక్టోబర్ 12 : ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కంచల్‌తండాకు చెందిన మాడోతు రాజ్‌కుమార్ ఎంపికయ్యారు. గురువారం యాదగిరిగుట్టలోని గొంగిడి నిలయంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి రాజ్‌కుమార్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులంతా బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ పటిష్టతకు, రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం నమోదుకు యువజన విభాగం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన విభాగం నాయకులు భట్యాక్ బీరప్ప, బాల్‌సింగ్‌నాయక్, ములక రాజు, జైపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, నిరుగొండ రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ జాబితాకు సహకరించాలి

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆలేరు, అక్టోబర్ 12 : తప్పులు లేని ఓటర్ జాబితా కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు. గురువారం ఆలేరు తాసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహేంద్ర యువసేన జాల కమిటీ

రాజాపేట, అక్టోబర్ 12 : మండలంలోని జాల గ్రామంలో గురువారం మహేంద్ర యువసేన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పసుపుల వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా కాకల్ల స్వామి, బర్మ మధు, సెక్రటరీ జనరల్‌గా ఠాకూర్ సాయిసూరజ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల గణేశ్, కోశాధికారిగా బర్మ బాలరాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు ఠాకూర్ భగత్‌సింగ్, సిరిపంగ మహేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) డీటీగా షఫియొద్దీన్

షఫియొద్దీన్ (డీటీ)

ఆత్మకూరు(ఎం), అక్టోబర్12 : మండల డిప్యూటీ తాసీల్దార్‌గా సయ్యద్ షఫియొద్దీన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షఫియొద్దీన్ పదోన్నతిపై ఆత్మకూరు(ఎం) డిప్యూటీ తాసీల్దార్‌గా వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ డిప్యూటీ తాసీల్దార్‌గా విధులు నిర్వహించిన శేఖర్ బదిలీపై చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లారు.

చౌదర్‌పల్లిలో వైద్య శిబిరం

చౌదర్‌పల్లి గ్రామస్తులకు మందులు పంపిణీ సర్పంచ్ కవిత

బొమ్మలరామారం, అక్టోబర్ 12 : మండలంలోని చౌదర్‌పల్లిలో గురువారం మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆపరేషన్లు అవసరమైన 40 మందిని గుర్తించి మెడిసిటీ ఆస్పత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రామిడి కవిత, వార్డు సభ్యులు, మెడిసిటీ ఆస్పత్రి వైద్యులు హృదయ్, రాహుల్, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 12 : పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో రూపొందించిన దేవీ శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ యజ్ఞం, కుంకుమార్చన, నైవేద్య నివేదన, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, ప్రతినిధులు పాలాది యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, భువనగిరి యాదగిరి, సీత కృష్ణ, గుండు బాలనర్సింహ, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, దోర్నాల కృష్ణపంతులు, ప్రసాద్‌పంతులు, మసనం చంద్రయ్య పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆలయ పాలకవర్గం ప్రతినిధులు

వృత్తి విద్య శిక్షణకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

-మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మధుప్రకాశ్

తుర్కపల్లి, అక్టోబర్ 12 : విద్యార్థులు సాధారణ విద్యతోపాటు వృత్తి విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని రాంపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మధుప్రకాశ్ సూచించారు. వృత్తి విద్య నైపుణ్యంలో భాగంగా బ్యూటీ వెల్నెస్, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో భువనగిరిలోని మైక్రో కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్, లైట్స్ బ్యూటీపార్లర్ నందు శిక్షణ పొందేందుకు గురువారం పాఠశాలలో విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా విభాగాల్లో 10 రోజులపాటు విద్యార్థులకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వృత్తి విద్య బోధకులు సునీత, మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 12 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు గురువారం మండల కేంద్రంలోని మోత్కూర్–భువనగిరి ప్రధాన రోడ్డుపై వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనదారుడు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ యాకూబ్, కానిస్టేబుల్ వేణు పాల్గొన్నారు.

గోడలపై రాతల తొలగింపు

ఆలేరు రూరల్, అక్టోబర్12 : ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారుల ఆదేశానుసారం పంచాయతీ అధికారులు వాల్‌రైటింగ్, బ్యానర్లను తొలగింపజేస్తున్నారు. గోడలపై రాసిన రాతలు కనిపించకుండా సున్నం వేయిస్తున్నారు. ప్రధాన వీధుల్లో కట్టిన బ్యానర్లను తొలగిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్ డాక్యుమెంట్ పోయినది
కోట నర్సింహారావు S/o.వెంకట్రామయ్య, హుజూర్‌నగర్ Plot Doc. No.6599/2006, Xerox సెంటర్‌లో పోయినది. దొరికినవారు సంప్ర॥9010727886.
NLG-

ప్లాట్ డాక్యుమెంట్ పోయినది
తాటికొండ సావిత్రి W/o.లక్ష్మీనర్సింహ రావు, హుజూర్‌నగర్ Plot Doc No.6597/2006, Xerox సెంటర్‌లో పోయినది. దొరికినవారు సంప్ర॥9010727886.
NLG-

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

మాగాని పొలం అమ్మబడును
నాయకన్ గూడెం చెర్వుకింద 5 ఎకరాల మాగాని అమ్మకానికి కలదు. హైవేకి 2వ బిట్టు Cont. No.9848773929, హైవే నుండి దారి కలదు.
NLG-310702

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638